# 18 సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి ...

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 29 డిసెంబర్ 2024 | పేజీలు : 8


# నాలా పనులు పూర్తయ్యేలా చర్యలు




## మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న నాలా పనులను శనివారం మున్సిపల్ సిబ్బంది, 3వ వార్డు కౌన్సిలర్ అహ్మద్ కసాదితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో అసంపూర్తిగా నిలిచిన ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాలా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి, పనులకు సంబంధించిన పూర్తి నిధులు కేటాయించే విధంగా అధికారులతో చర్చించి, పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకొని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల

- తరగతి గదిలో పెచ్చులూడి పడటంతో భయాందోళనకు గురైన విద్యార్థులు






కొడంగల్, డిసెంబరు 28 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్‌లో హరిజన్ చేరి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు, ఉపా. ధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సమయంలో పైకప్పు పెచ్చులూడి పడటంతో భయాందోళనతో విద్యార్థులు బయటకు పరుగులు తీశారని ప్రధానోపాధ్యాయురాలు కీర్తి వాపోయారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రతీ రోజు భయాందోళనతో విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తూర్పు భీములు, వెంకటయ్య, నరేశ్, మహిమూద్, అశోక్, గోపి, బసంత్ తదితరులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.

# సర్వ మత సమానత్వమే సమాజానికి ఉపయోగం

▶▶ తెలంగాణ రాష్ట్ర మొదటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ▶▶ మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ▶▶ టీయుఎఫఐ డిసి ,బి ఎం సి మేయ రు చిగురింత పారిజాత రెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28):సర్వమత సమానత్వం సమాజానికి అందజేసిన మహాయోగి ఆధ్యాత్మిక గురువు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని తెలంగాణ రాష్ట్ర ప్రథమ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల గూడ చందన చెరువు కట్టపై మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి నేతృ త్వంలో విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మొదటి స్పీకర్ మధుసూదన్ చారి, పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరుని నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,బి ఎం సి కార్పోరెప్ష మేయరు తొపాటు పలువురు నాయకులతో కలిసి బ్రహ్మంగారి మఠం వారి వంశ వారసుడు 8వ తరం వారసులు

మిగతా 2లో

### రెవెన్యూ సమస్యల పట్ల

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): రెవెన్యూ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకై, భూమి లభ్యత ప్రతిపాదనలు, పాత ధాన్యం సేకరణ, ధాన్యం నిలువ చేసిన భవనాలు, ఓఆర్సి 38ఇ, ధరణి పెండెన్సీ తదితర అంశాలపై ఆయన మండల తహసిల్దార్లు, రెవెన్యూ సంబంధిత సూపరింటెండెంట్ లతో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన రెవెన్యూ అధికారులకు సూచించారు. ధరణిలో ఎలాంటి పెండింగ్ లు ఉండకుండా ఫైల్స్ క్లియరెన్స్ చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి గుర్తించబడిన భూముల వివరాలను సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భవనాలు నిర్మాణాలకు సంబంధించిన భూములను గుర్తించడంతోపాటు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికీ విద్యా సంస్థల కు పంపించే బియ్యం లభ్యత, నాణ్యతను అదేవిధంగా బియ్యం నిలువ గోదాములను, చౌకధర దుకానాలను తనిఖీలు చేసి ఎప్పటి కప్పుడు పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు లు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ హెచ్ఎండిఎ లేఔట్‌లో రైతులు ప్లాట్లు అమ్ముకోవద్దు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారె డ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 28): బీఆర్ఎస్ ప్రభుత్వం ముందు చూపుతో ఫార్మాసిటీలో కోల్పోయిన రైతులుకు అందించిన ప్లాట్లను తొందరపడి అమ్ముకోద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం కందుకూరు మండలంలో పర్యటనలో భాగంగా లేఔట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో భూములు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడొద్దన్న ఉద్దేశ్యంతో ఎకరం భూమి కోల్పోయిన రైతులకు గుంట చొప్పున కేటాయించాలని కోరడంతో సానుకూలంగా స్పందించడంతో ఆనాడు అట్టి రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్లాట్లు కేటాయించిన వారు 5 సంవత్సరాల తర్వాత అమ్ముకునే విధంగా హక్కు కల్పిద్దాం అనుకున్నామని తెలిపారు. కొంత మంది అమాయక రైతులు రియల్ వ్యాపారుల భ్రమలు కల్పించి అమాయక రైతుల వద్ద తక్కువ ధరకు కొని సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు.

మిగతా 6లో

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి కొవ్వొత్తుల ర్యాలీ




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28):భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బాలాపూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వరికుప్పల శివ ఆధ్వర్యంలో బాలాపూర్ వద్ద కొవ్వొత్తులను వెలిగించి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగార్జున, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిగురింత దయాసాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జీ. దళపతి గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరుగానీ సాయి, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొంతం సందీప్, బాలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది రంజిత్, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మత సమానత్వమే సమాజానికి ఉపయోగం

**మొదటిపేజీ తరువాయి...** వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కరకమల ములచే నిర్వహించిన శ్రీ శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిభ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భవిష్యత్తు పరిణామాలను దైవ స్వరూపులు మాత్రమే చెప్పగలరని ఆ కోవలోకే వీరబ్రహ్మేంద్రస్వామి వస్తారని ఆయన దివ్య దృష్టితో జరగబోయే కాలాన్ని చెప్పడం గొప్ప విషయమని అన్నారు. ఆయన బోధనలు ఆచరించడమే కాక భవిష్యత్తు తరాలకు చెప్పవలసిన అవసరం ఈ తరం పై ఉంది అని అన్నారు.వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద నిర్మాణాలకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకై జన్మించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తన బోధనలు భవిష్యత్తు తరాలకు అందించాలని ఆశించారని ఈ తరం వారు ఆ కోవాలోనే నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పసునూరు బిక్షపతి చారి అధ్యక్షత వహించగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం వంశస్థులు ముని మనవడు శ్రీ శ్రీ వీరభద్ర స్వాముల వారిని పూర్ణకుంభంతో స్వాగతించగా వారి కర కమలములచే విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ల చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పోరెడ్డి పద్మా భాస్కర్ రెడ్డి ,అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యవర్గం చైర్మన్ బ్రహ్మశ్రీ రాగి పణి అశోకా చారి ప్రధాన కార్యదర్శి రాయపల్లి కృష్ణమాచారి అధ్యక్షులు బ్రహ్మశ్రీ పసునూరి బిక్షపతి చారి కోశాధికారి కలకొండ శ్రీనివాసాచారి కార్యవర్గ సభ్యులకు తెలంగాణ మొదటి స్పీకర్ మధుసూదనాచారి మాజీమంత్రి మహేశ్వరం నియో జకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఘన సన్మానం అందజేశారు.

## సంజయ్ గాంధీనగర్‌లో...బియ్యం, బ్లాంకెట్స్,దుస్తులు పంపిణి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధి లోని సంజయ్ గాంధీనగర్ లో శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లెప్రసీ బాధిత కుటుం బాల కు బియ్యం బ్యాగ్, బ్లాంకెట్స్,దుస్తులను పంపిణి చేశారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ సహ?కారంతో, స్లాప్- టిస్ రాష్ట్ర అధ్యక్షుడు యం రమేష్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హాజరై 100 మందిలెప్రసీ బాధితులకు వాటిని పంపిణీ చేశారు.

## అయ్యప్ప స్వామి పూలమాల వేలం పాట



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన 11పూలమాలలకు శనివారం వేలంపాట నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో స్వామివారి మెడలోని పూలదండ రూ.11.600లు, పంచ వస్త్రం రూ.11.500ల చొప్పున పరమేశ్వర్ రెడ్డి రూ.23.100లకు దక్కించుకున్నారు. ద్వితీయ పూలమాలను ఈరంకి విజయ్ గౌడ్ రూ.1000కి దక్కించుకోగా, మిగిలిన మాలలను ఒక్కోటి రూ.500 చొప్పున అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు దక్కించుకున్నారు. పూలమాలలు, పంచ వస్త్రం వేలానికి సంబంధించి రూ.30 వేల ఆదాయం సమకూరిందని, ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. అయ్యప్ప స్వామి వారి మాల దక్కించుకుంటే శుభం జరుగుతుందన్న విశ్వాసంతోని పోటీపడి అయ్యప్ప స్వాములు అయ్యప్ప మాలలు కైవసం చేసుకున్నారన్నారు.


## అయ్యప్ప స్వామి సన్నిదాన నిర్మాణానికి లక్ష విరాళం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో అయ్యప్ప స్వాములు సన్మిదాన నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. శనివారం గురుస్వామి చిట్టె అంజయ్య గురుస్వామి లక్ష రూపాయల చెక్కును అందించి నిర్మాణంలో భాగస్వాములు అయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రథమ స్పీకర్ ను కలిసిన అర్కల కామేష్ రెడ్డి

★శాలువాతో సత్కరించి పూల బొకే ను అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నీ తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి స్పీకర్ సిరికొండ మధుసూదన్ చారి ని మర్యాదపూర్వకంగా కలిసిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పూల బొకే ఇచ్చి అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్, బడంగ్పేట్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిరెడ్డి రామిరెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, ధనలక్ష్మి రాజకుమార్, బిఎంసి కోఆప్షన్ సభ్యులు జీ. రఘునందన్ చారి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్‌లో పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర





గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 12 వ డివిజన్ హిమాయత్‌సాగర్‌లో కమిషనర్ శరత్ చంద్ర ఇందిరమ్మ ఇళ్ల సర్వే రీ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో చేపట్టే సర్వేను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈ సర్వేను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కే. శివకుమార్, వార్డు ఆఫీసర్ శ్రీశైలం, బిల్ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనియత విద్యా భోదక, పర్యవేక్షకుల సమావేశాన్ని జయప్రదం చేయాలి

★ అనియత విద్యా భోదక, పర్యవేక్షకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది చక్రపాణి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) : రేపు ఇబ్రహీంపట్నంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగే అనియత విద్యా భోదక, పర్యవేక్షకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నోములలో విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాలకు వెళ్లని వారు, మధ్యలో బడి మానేసిన వారి కోసం ప్రవేశపెట్టిన అనియత విద్యా పథకంలో నిరక్షరాస్యత నిర్మూలనకోసం 23 సంవత్సరాలు పనిచేసిన సూపర్‌వైజర్లను, భోదకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. గతంలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్నో జీవోలు తెచ్చిన కూడా నేటికి ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు మోసం చేశాయని మండిపడ్డారు. మన సమస్యలపై మీద చర్చించుకోవడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇబ్రహీంపట్నంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అద్యక్షుడు ఎండీ నజీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. విఠల్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. కావునా గతంలో పనిచేసిన అనియత బోధక, సూపర్ వైజర్లు తప్పకుండా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు శనివారం మాడ్గుల మండల కేంద్రంలో మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట మన్మోహన్‌సింగ్ చిత్రపటాన్ని ఉంచి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, రేవంత్‌మిత్రమండలి నాయకులు హుస్సేన్, గోవింద్ రెడ్డి, ఇబ్రహీం, ఎమ్మె శ్రీను, అన్నెపాక నర్సింహ్మా, అన్నెపాక వెంకటయ్య, జంగయ్య, పెద్దయ్య పాల్గొన్నారు.

### యాప్‌తో ఇబ్బంది పడుతున్న సిబ్బంది

# గడువులోగా సర్వే పూర్తి సాధ్యమేనా...

- సొంతింటి కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
- మండల ప్రత్యేక అధికారి యాదయ్య



యాలాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): మండలం పరిధిలోని బండమీదిపల్లి, పగిడిపల్లి, జుంటుపల్లి బెన్నూర్, కిష్టాపూర్, హాజీపూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు లేకుండా సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమంలో ఎంపీవో యాదయ్య పరిశీలన చేసి, సంబందించిన గ్రామాల ప్రజా పాలనలో ఇండ్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారు కావలసిన డాకుమెంట్స్ సమర్పించి సర్వే చేయించుకోవాలని, సర్వేయర్‌లు, కార్యదర్శులు గ్రామాలలో డప్పు సాటింపుతో మిగిలిన వారిని సర్వే పూర్తి చేయాలని సూచించారు,దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని వదలకుండ తప్పనిసరిగా వారిని సర్వే చేయాలని కార్యదర్శులు, సర్వేర్లు అందరు సమన్వయంతో కృషి చేయుటలో సర్వయర్లు చాలా జాగ్రత్తగా తప్పులు లేకుండా చేస్తున్నారు. డిసెంబర్ 31తో ముగిస్తున్నందున రెండు రోజులు ఉన్నందున ఎవరు కూడా మిగిలిపోకుండా సర్వే పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు,కిష్టప్ప, తారక చారి,ఉదయ్ కుమార్, రవీందర్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేయకూడదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. అనంతరం తండావాసులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి, మాజీ ఉపసర్పంచ్ హునిబాయి, రవి నాయక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నిల్య నాయక్, వచ్చా నాయక్, శ్రీను నాయక్, తులసి రామ్ నాయక్, రవి నాయక్, శ్రీను ,రాహుల్ ,అంబర్ సింగ్ నాయక్, గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

- వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి




రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతాలను కాపాడాలని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం వికారాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ధారూర్ మండల పోలీస్ స్టేషన్,ధారూర్ సర్కిల్ ఆఫీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు.రౌడీ షీటర్ల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాలు ప్రతి గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్ దృష్ట్యా సిబ్బంది గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టి, శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీరితోపాటు సీఐ రఘురాములు,ఎస్సై వేణుగోపాల్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఈ నెల 31న అయ్యప్ప స్వామి మహా పడి పూజ

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ
- అన్నీ ఏర్పాట్లకు శ్రీకారం



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఈ నెల 31వ తేదీన మంగళవారం అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు పట్టణంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో ఈ పూజ కార్యక్ర మం చేపట్టానున్నారు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహా పడి పూజ కార్యక్రమం ను ఘనంగా చేపట్టానున్నారు ఈ మహా పడి పూజ లో పాల్గొనేందుకు తాండూరు టౌన్ తో పాటు నియోజకవర్గం లోని అయ్యప్ప స్వాములు రానున్నారు పూజను తిలకించి తీర్థ ప్రసాదాలు అందుకునేందుకు నియోజకవర్గం లోని అన్నీ ప్రాంతాల నుండి ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులు హాజరు కానున్నారు ఇప్పటికే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు అందరికి సమాచారం ఇస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్‌కు సహకరించండి

- ఎంపీడీవో హెచ్. మహేష్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ గత 10 రోజుల నుంచి ప్రారంభం కాబడి ఈనెల 31 తేది నాటికి పూర్తి కాబడుతున్నది. కావున ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న దోమ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల లబ్ధిదారులందరూ సకాలంలో అందుబాటులో ఉండి, వెరిఫికేషన్కు వచ్చినటువంటి పంచాయతీ కార్యదర్శులకు సహకరించగలరని, సమయము తక్కువగా ఉండడం వల్ల చివరి రోజులలో సర్వర్ చాలా బిజీగా ఉంటుంది. కావున ఈ రెండు రోజులలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ కు మీరందరూ మీ ఇంటి దగ్గర ఉండి ఆధార్ కార్డ్, ట్యాక్స్ రిసిప్ట్, రేషన్ కార్డ్ అందుబాటులో ఉంచుకోగలరని కోరనైనది. మీ ఇంటి పక్కన వాళ్ళు వేరే ప్రదేశంలో ఉన్నచో వారికి కూడా తెలియ చేయలి అన్ని ఎంపీడీవో మహేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కరోబార్ తిరుపతయ్య పాల్గొన్నారు.

## తాండూరులో వ్యర్థాల సేకరణ కోసం వేసిన వేలం పూర్తి

- 12 లక్షల55 వేలకు వేలం పూర్తి
- రికార్డు ఆదాయం దక్కించు కున్న మున్సిపాలీటీ



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): తాండూరు మున్సిపాల్టీ లొ చికెన్, మటన్ వ్యర్థ ల సేకరణ కోసం వేసిన వేలం పాట శనివారం నాడు ముగిసింది ఈ బహిరంగ వేలంలో పలువురు పాల్గొని అత్యధికంగా వేలం పడిన వ్యక్తి టెండర్ ను దక్కించుకున్నారు. ఆఫ్జల్ అనే వ్యక్తి పన్నెండు లక్షల 55వేలకు దక్కించుకున్నారు ఈ వేలంలో పాట పడి టెండర్ ను దక్కించు కున్న వారం రోజుల్లో మున్సిపల్‌కు డబ్బులు చెల్లించవలసి ఉంది. ఈ డబ్బులు సకాలంలో చెల్లించ కుంటే వేలంలో రెండవ వరుసలో ఉన్న వ్యక్తికి టెండర్ ను అప్పగిస్తారు గతంలో కూడా ఒక్క వ్యక్తి ముప్పై లక్షలకు వేలం దక్కించుకున్న డబ్బులు చెల్లించ క పోవడంతో టెండర్ ను రద్దు చేశారు. ఇందుకు సంబందించిన నిబంధనలను మున్సిపల్ చెర్మన్ స్వప్న, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి లు వివరించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ కౌన్సిలర్స్ ప్రభాకర్ గౌడ్, సంగీత ఠాగూర్, వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం

## భారత దేశానికి తీరని లోటు



చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాలు అర్పించారు. మాజీ సర్పంచ్ గందే రాములు,గుడిసె రాము మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు అని అన్నారు. ఆర్థిక వేత్తగా,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా. అర్థికమంత్రిగా.దేశంలో ఎన్నో సంస్కరణలకు దిశ నిర్దేశం చేసిన వ్యక్తి అని అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన ఒకరు ఆర్థిక శస్త్రవేతగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 1991 లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు ఉపాధి హామీ పతకాని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గల ప్రజలకు ఉపాధి కల్పించడం,తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోసించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గందే రాములు, నర్సింహా రెడ్డి, బాల్ రాజ్, గుడిసె రాము, కుర్వ రమేష్, ఇంత్యాజ్, హైమద్, ముబెర్, మహేష్, కృష్ణ హరి లాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ అర్జున్



కొడంగల్, డిసెంబరు 28 (మేజర్ న్యూస్) : కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కార్గిల్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్, ఫీడర్ మెయింటేనెన్స్ పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ అర్జున్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్, పెద్దనందిగామ, రావుల్‌పల్లి గ్రామాలతో పాటు టేకుల్‌కోడ్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# తుమ్మలూర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితారెడ్డి, అందెల శ్రీరాములు, మేయర్ పారిజాత



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు28): మండలంలోని తుమ్మలూరు గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ఇరుముడి పూజను శనివారం ఘనంగా నిర్వహిచారు. మాజీ ఉపసర్పంచ్ గంట అర్పిత వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేశవగురుస్వామి అమృత హస్తాలతో శ్రీశ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అలంకరణతో భక్తులను కనువిందు చేశాయి. పూజ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్,



బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్ది రామ్‌రెడ్డి, అంబయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కటికల శ్రీహరి, గంట రామ్‌రెడ్డి, గోవర్ధన్, నర్సింహ, మంత్రి రాజేష్,జంగయ్య, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- ఇండ్లులేకనే ఇందిరమ్మ పథకానికి దరకాస్తు చేసుకుంటే ఇంటిపన్నులు కట్టాలనడం సరికాదు
- అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలమేరకే పేదలకు ఇబ్బంది లేకుండ సర్వే పూర్తిచేయాలి
- ఇందిరమ్మ కమిటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరెలా చూడాలి : మాడ్గుల మాజీ ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడానికి క్షేత్రస్థాయి సర్వేకు శ్రీకారం చుట్టిందని మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ అన్నారు. ఇండ్లే లేక ఇందిరమ్మ పథకానికి దరకాస్తు చేసుకున్న పేదలను కొందరు సర్వే అధికారులు ఇంటిపన్నులు చెల్లిస్తేనే మీ పేర్లు ప్రభుత్వానికి పంపే యాప్‌లో నమోదు చేస్తామని భయపెడుతున్నట్లు వివిధ గ్రామాల పేదలు వాపోయినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో శనివారం పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చవిచూస్తున్నాగాని ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీ పథకాలతో పాటు మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిల అమలుకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ప్రజలకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కటి కూడ మంజూరు చేయకపోగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనతో ఆందోళనకు గురై కాంగ్రెస్‌పై బురదజల్లే యత్నానికి ఒడిగట్టి ప్రజలను మభ్యపెట్టజూస్తున్నట్లు పాండుగౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదకు సొంతిల్లు నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నదని, లబ్ధిదారుల ఎంపికకు చేపట్టిన సర్వే ఈనెలాఖరుతో ముగుస్తున్నందున గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు సర్వే అధికారులు దరకాస్తుదారులైన పేదలను ఇబ్బందులకు గురిచేయకుండ చూడాలని కోరారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదలందరూ సర్వే అధికారులకు తమ ఇంటి స్థలాలు, ఇతర ధ్రువపత్రాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు పొందాలని సూచించారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.2.50 లక్షల విరాళం


★దాతకు కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 28): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.2.5 లక్షల విరాళం అందించారు. దేవాయలంలో మౌళిక వసతుల కోసం దాత కాంట్రాక్టర్ రామ వంశీ భారీ విరాళం అందించి దైవ భక్తిని చాటుకున్నారు. దాతకు ముదిరాజ్ కమిటీ ఆద్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు వారికి లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.సన్నీళ్ళ శ్రీరాములు,సన్నీళ్ల వెంకటేష్, యాదయ్య, నారాయణ, చింతల మల్లేష్, డిల్లీ సురేష్, అరిగె మహేందర్, జక్కులు రాజు, సన్నీళ్ల రాజేందర్, శ్రీకాంత్, అరిగె అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిథిలా నగర్ కాలనీలో అయ్యప్ప మహా పడిపూజ

★అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొనీ, 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన సబితా



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28):శనివారం సాయంత్రం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన జిల్లెలగూడ మిథిలా నగర్ కాలనీ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ గురుస్వామి 16వ డివిజన్ కార్పొరేటర్ 25వ సంవత్సరం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం శాసనసభ్యురాలు రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విచ్చేసి పూజలో హాజరై, 16 డివిజన్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేర్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్, లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, సిద్దాల పద్మ అంజయ్య, రాష్ట్ర బంజారా సంఘ నాయకులు జిల్లెల గూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగులు అనిత అనీల్ కుమార్ యాదవ్, మీర్పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జిల్లెల్ల లక్ష్మయ్య యాదవ్, టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, బి ఆర్ఎస్ వర్కింగ్ మహేశ్వరం నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఈ కిడ్స్ పోటీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):జల్ పల్లి, శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో ఈ కిడ్స్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ లో జరిగిన ఈ కిడ్స్ పోటీలలో భాగంగా చిన్నారులు పాటలు,కథలతో స్కూల్ ఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ ప్రియాంక, ప్రిన్సిపల్ రవికుమార్, హరిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28) : మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో గల చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు, భజన బృందం ఆధ్వర్యంలో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన చేగు భద్రప్ప దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను 6వ వార్డు కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా దేవాలయంలో అన్నదాన నిర్వహణ కోసం కాంట్రాక్టర్ యెన్నం గోపాల్ రెడ్డి రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింహులు, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘువేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, శంకరయ్య యాదవ్, బచ్చన్న, కొత్త సత్తయ్య, సుధాకర్ రెడ్డి, రవీందర్, సింగపాక లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలి

ఎంపీడీవో బాలశంకర్





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. ఇండ్లు లేని నిరుపేదలతో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి ఒకే ఇంటిలో మూడు, నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ కమీషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఆశాజ్యోతి

## మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామిర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేద ప్రజలకు నిజమైన ఆశాజ్యోతిగా మారిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. శనివారం బోయిన్పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామానికి చెందిన ర్యాకల నరసింహకు రూ.60 వేలు, బుద్ధి యాదగిరికి రూ.51 వేలు వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నిధి అందేలా చేయడం తన కర్తవ్యమని పేర్కొన్నారు. పేద ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ప్రోత్సహించారు. స్థానిక నాయకులు అర్హులైన వారికి మార్గదర్శకంగా ఉండాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్


ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

రెడ్డి, పోతారం మాజీ సర్పంచ్ హరి మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, నాయకులు నాగరాజు గుప్తా, జంగారెడ్డి, అనిల్ రెడ్డి, వంగా వెంకట్ రెడ్డి, సుధాకర్, మహేష్ వెంకటేష్, యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలు తమ అర్హతలను నిర్ధారించుకొని, ఈ పథకం ద్వారా సహాయం పొందాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు.

# దేశ చరిత్రలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

## కుల్కచర్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః భారతదేశం ఆర్థిక పురోగతి సాధించడానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరవలేని వని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి రక్షించడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ అగ్రదేశాల తో సమానంగా చూపించిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ప్రపంచ దేశాలతో స్నేహభావం ఏర్పరుచుకుని అనేక రకాలైన పెట్టుబడులను దేశంలో పెట్టించి అభివృద్ధి చేసిన రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, చంద్ర భూపాల్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి, తమ్మలి రామచంద్రయ్య, రాంచంద్రనాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, అంతారం మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఘనాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు రాంచందర్ నాయక్, శివనంద్, మొగులయ్య, మోత్కూర్ వెంకటేష్, షర్ఫుద్దీన్, కృష్ణయ్య, అమృతయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి భాస్కర్, బాబు, శ్రీను, భాను, రాములు, విష్ణు, శంకర్, పులింగా వెంకటేష్, విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

# యువత ఆటలపై ఆసక్తి చూపించాలి

## ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28)ః

నెహ్రూ యువ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే బ్లాక్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ నందు జిల్లా యూత్ ఆఫీసర్ ఐజయ్య సహకారంతో, ఎంపీడీవో మహేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి యువత 15 ఏళ్ల నుంచి 25 సంవత్సరాల లోపు గల వారికి వాలీబాల్ (బాలురకు), కబడ్డీ (బాలికలకు), బ్యాట్మెంటన్, 100 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఎంపిడిఓ మహేష్ బాబు మాట్లాడుతూ యువతయువత ఆటల పై ఆసక్తి చూపించాలి. వారి భవితకు స్ఫూర్తి నిస్తాయి అని, అందరు చెడు దారిలో వెళ్లకుండా ప్రతిరోజు ఆటలు ఆడాలని కోరారు. వాలీబాల్ లో శివాజీ సేన యూత్ అసోసియేషన్ అయినాపూర్ వారికి మొదటి బహుమతి గెలుపొందగా, రెండవ బహుమతి ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమ విద్యార్థుల గెలుపొందారు. కబడ్డీ మొదటి బహుమతి కేజీబీవీ విద్యార్థినిలు గెలుపొందగా రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ విద్యార్థినీలు గెలుపొందారు. బ్యాట్మెంటన్ లో మొదటి బహుమతి శిరీష, వెంకటలక్ష్మి, రెండవ బహుమతి పి . శిరీష, నందిని గెలుపొందారు. 100 మీటర్ల పరుగు పందెంలో మహిళా విభాగంలో మొదటి బహుమతి బి కీర్తన, రెండవ బహుమతి రజిత కైవసం చేసుకోగా, బాలుర విభాగంలో మొదటి బహుమతి టీ నితిన్, రెండవ బహుమతి తిరుపతి విజయం సాధించారు. అనంతరం నెహ్రూ యువ కేంద్ర వారిచే బహుమతులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ. వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయ బృందము నరేందర్ రెడ్డి, వెంకటయ్య, నజీర్, బుజ్జి బాబు, వెంకటయ్య, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు సురేష్, ఫిజికల్ డైరెక్టర్‌లు, ఇ. సత్తయ్య, కృష్ణమూర్తి, వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కొడంగల్, డిసెంబరు 28 (మేజర్ న్యూస్):
కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, కుర్వ సాయిలు, సాయిలు తదితరులు అన్నారు. గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర మోటార్ కాలిపోయి పది రోజులు గడుస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా ఎల్లమ్మ ఆలయం ఎస్సీ కాలనీలో మూడు రోజులుగా తాగునీటి సరఫరా బంద్ అయిం దని, ప్రత్యామ్నాయ వ్యవస్థ లేకపోవడంతో తాగునీటి కష్టాలు తప్పడం లేదని వాపోయారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సరఫరా పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రేషన్ డీలర్‌లు సమయ పాలన పాటించాలి

## • తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్


రేషన్ డీలర్‌లతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, డిసెంబరు 28 (మేజర్ న్యూస్): ప్రభుత్వం అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్‌లు సమయ పాలన పాటించాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేది నుంచి 18 వరకు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. దుకాణాల్లో రేషన్ డీలర్ పేరు, మొబైల్ నెంబర్, స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో రేషన్ డీలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

## • సీఐ శ్రీనివాస్ రెడ్డి


ఇటుక బట్టి యజమానులతో మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఇటుక బట్టీల కర్మాగారాలను పరిశీలించి యజమానులతో మాట్లాడారు. బడిడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఇటుక బట్టీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలన్నారు. ఇటుక బట్టీల్లో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడి ఆధార్ కార్డు తీసుకొని త్వరలో పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అన్వేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన


ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్న జీవమిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహడ్ గ్రామంలో జీవ మిత్ర ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం ప్లాస్టిక్ ను నిషేదించిందని వాడ కూడదని గ్రామ కార్యదర్శి కవిత తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని ఆర్గనికు కవర్లు వాడాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో చెత్తను అందిస్తే జీపీ పారిశుద్ధ్య కార్మికులు తీసుకోరని తెలిపారు. గ్రా మాల్లో ప్లాస్టిక్ నిషేధంపై జీవ మిత్ర ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీ యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవ మిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు సాయి భారత్ కుమార్, ఉత్తమ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా పేర్గాంచిన గొప్ప కాలజ్ఞాని

**▶▶ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ▶▶ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న చేవెళ్ల ఎం పీ కె.వి.ఆర్, అందెల ▶▶ సకల జనుల హితం కోరిన సంఘసంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి**



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28): జిల్లెలగూడ చందన చెరువు కట్టపై శ్రీశ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరంనియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ చందన చెరువు కట్టపై శనివారం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథులు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల తో పాటు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడారు... వీరబ్రహ్మేంద్రస్వామి గారు కేవలం కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి కాదు, అంతకు మించిన గొప్ప సంఘసంస్కర్త, హిందూ ధర్మ పరిరక్షకులు అని అన్నారు. అందేల మాట్లాడుతూ... సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. సంఘసంస్కర్త విపత్తులో మునిగిన హిందూ సమాజాన్ని రక్షించడానికి ఆ విధాత సృష్టించిన హిందూ ధర్మ రక్షా కవచమై శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడారు. స్వామివారిని స్మరించుకుంటూ మనమందరం సమసమాజం బాటన నడవాలని కోరారు. ఆ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్, బిజెపి సీనియర్ నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి పలువురు నేతలతో ఆవిష్కరించడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులు అన్నారు. విచ్చేసిన అతిథులకు శాలువాతో సత్కరించి వీరబ్రహ్మేంద్రస్వామి సీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎం ఎం సి అధ్యక్షులు పెంద్యాల నరసింహ, కమిటీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, స్థానిక కార్పొరేటర్లు కరుణానిధి, చేవ్వ శ్రవణ్, జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి, గౌరి శంకర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విక్కీ సాగర్, బీజేవైఎం నాయకులు అమరేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు, ఉత్సవ సంఘం కమిటీ సభ్యులు విశ్వకర్మ కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిరైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**– ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్**

మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 28): సిసిఐ ద్వారా పత్తికొనుగోళ్ళు నిలిచి పోయాయని గ్రామాలలో పత్తి వ్యాపారులు, దళారులు రైతులను మోసం చేయజూస్తున్నట్లు ఆమనగల్లు మార్కెట్ కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్ అన్నారు. ఈ సీజన్ ముగిసేవరకు సిసిఐ ద్వారా ప్రభుత్వం పత్తికొనుగోళ్ళు జరుపుతున్నట్లు, పత్తిరైతులంతా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. మేరకు శనివారం ఆయన మేజర్న్యూస్‌తో మాట్లాడుతూ పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా మొద ట్లో క్వింటాల్‌కు 7525 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసిందని, ఈ మధ్యనే కేవలం 75 రూపాయలను క్వింటాల్‌కు తగ్గించి సిసిఐ ద్వారా పత్తికొనుగోళ్ళు యధావిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. కాని గ్రామాలలో కొందరు దళారులు, పత్తివ్యాపారులు రైతులను మోసం చేసేలా సిసిఐ ద్వారా కొనుగోళ్ళు నిలిచిపోయాయని ఆందోళనకు గురిచేస్తున్నట్లు పల్లె జంగయ్యగౌడ్ వివరించారు. పత్తిరైతులెవరు ఆందోళన చెందకుండ ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి లబ్ధిపొందాలని కోరారు.

# మాజీ ప్రధానికి సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి ఘననివాళి



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 28): భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్‌సింగ్ పార్థీవదేహాన్ని శనివారం సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి సందర్శించి ఘనంగా నివాళులర్పించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి న్యూఢిల్లీలో మాజీ ప్రధాని నివాసానికి చేరుకొని మన్మోహన్‌సింగ్‌కు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు ఆయన వెల్లడించారు. సందర్భంగా అధ్యాపకుడిగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థికశాఖమంత్రిగానే కాకుండ పదేండ్ల కాలం భారతప్రధానిగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలను వంశీచంద్‌రెడ్డి గుర్తుచేశారని బికెఆర్ తెలిపారు. మన్మోహన్‌సింగ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

# ఫార్మాసిటీ హెచ్ఎండిఎ లేఔట్‌లో రైతులు ప్లాట్లు అమ్ముకోవద్దు



***మొదటిపేజీ తరువాయి...*** భవిష్యత్‌లో మన భూములకు ధరలు పెరుగుతాయని, తొందరపడి అమ్ముకోవద్దని సూచించారు. కార్మక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాకి ఇందిరమ్మదశరథ ముదిరాజ్, నరేందర్‌గౌడ్, సరళమ్మ పాండు, రజితప్రవీణ్ నాయక్, తాంద్ర దేవేందర్, కాకి రాములు, నాయకులు మేఘనాథ్‌రెడ్డి, కొడల్‌రెడ్డి, బొక్క దీక్షిత్‌రెడ్డి, తిరుపతయ్య, భీమ్‌నాయక్, డిల్లి కృష్ణ, మహిపాల్ గౌడ్, డిల్లీ గణేష్, ఎగ్గిడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**★ మంచాలలో సాధురాం కంటి హస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) : సాధురం కంటి హస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం మంచాలలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. శిబిరాన్ని ఎస్ఐ లాలయ్య, ఏఎస్ఐ సతీష్, ఏపీఎం శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపును అందించాలనే దృక్పథంతో ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వంద మందికి కంటి పరీక్షలు, 25 మందికి కంటి ఆపరేషన్లు గుర్తించామని డాక్టర్ ఎంఎస్ రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు భగవాన్ యాదగిరి, బిక్షపతి, పంచాయతీ కార్య దర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, గ్రామస్థులు పాల్గొ న్నారు.

# అయ్యప్ప స్వాములకు వీడ్కోలు పలికిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్న్యూస్ (డిసెంబర్ 28) : అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హనుమాన్ సన్నిధానం అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు శబరిమలై యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రకు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు మండల దీక్షను పూర్తి చేసుకొని పోవడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నరహరి, వేణుగోపాల్, జగదీష్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం



కందుకూరు, మేజర్న్యూస్ ( డిసెంబర్ 28): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు నెరవేర్చాలని రెండు రోజుల సమ్మెలో భాగంగా శనివారం ఆర్డీవో, ఎంపీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులకు రెండు లక్షల భీమాసౌకర్యం కల్పించాలని, 18 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహ, హరికృష్ణ, జంగయ్య, రాములు, చంద్రయ్య, చెన్నయ్య,రాములమ్మ,లక్ష్మమ్మ, రాధిక,విజయ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 28 ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సిఎం క్రీడా పోటీల్లో(ట్రైతలాన్) రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటిల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి హరినాథ్‌రెడ్డి రన్నింగ్‌రేస్ 600, 100 మీటర్స్ మరియు లాంగ్‌జంప్‌లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించగా శనివారం మున్సిపల్ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి విద్యార్థిని శాలువాతో సత్కరించి విద్యార్థులకు క్రీడా పోటీలకు కావలిసిన క్రీడా సామాగ్రిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ నిరంజన్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రవన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ముంచిన బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు

# మంద ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

● సొంత పార్టీ కార్యకర్తల నుంచి కోట్లాది రూపాయల వసూళ్లు ● స్వచ్ఛంద సంస్థ ముసుగులో తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులు ● మంద ప్రభాకర్, మాల్యవి కరుణోదయ సొసైటీ యాజమాని కొండ కృష్ణమ్మలపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ బి.ఎస్.పి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్వచ్ఛంద సంస్థ ముసుగులో బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ పేద ప్రజలను, సొంత పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నారని పలువురు బాధితులు ఆరోపించారు. గ్రామాలలో ఇళ్లు కట్టిస్తానని, నాబార్డు నుంచి వివిధ పథకాల సబ్సిడీ తోపాటు డైరీ, వ్యవసాయ, చేపల పెంపకం వంటి రుణాలు ఇప్పిస్తానని, మార్జిన్ మనీ, ఖర్చుల పేరుతో కోట్లాది రూపాయలను వసూలు చేసి మోసం చేసిన మంద ప్రభాకర్, మాల్యవి కరుణోదయ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు కొండ కృష్ణమ్మలపై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్బులు ఇచ్చి మోసపోయిన వందలాది బాధితులు శనివారం హైదరాబాద్ లక్డిక పుల్ లోని బి.ఎస్.పి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టండించారు. బి.ఎస్.పి కార్యాలయం ముందు బైఠాయించి మంద ప్రభాకర్, కొండ కృష్ణమ్మలపై చర్యలు తీసుకోవాలి, తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాను చేసారు. ఈ సందర్భంగా బాధితులు పల్లేటీ రవీందర్, గుర్రాల నాగయ్య, ముడిగి భిక్షపతి, నాతూరామ్, గ్యార జంగయ్య, పూదరి నరసింహా, జిల్లా రవి, వంగ కృష్ణయ్య, అజ్జాలవురం శ్రీనివాస్ తదితరులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పేద ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు కోట్లాది రూపాయలను మంద ప్రభాకర్, కొండ కృష్ణమ్మ కలిసి వసూలు చేశారని తెలిపారు. రుణాలు ఇప్పించాలని లేదా డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితులు కోరారు. ఆయన ఒక స్వచ్ఛంద సంస్థతో సంబంధం పెట్టుకుని మునుగోడు నియోజకవర్గంలో తన ద్వారా రూ.42 లక్షలను పేద ప్రజలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి తీసుకున్నారని పల్లేటీ రవీందర్ తెలిపారు. రెండేళ్లు దాటడంతో, తమ డబ్బులు ఎప్పుడు ఇస్తావని గట్టిగా అడిగానన్నారు. ఏమనుకుంటున్నావు. నువ్వు ఒక రాష్ట్ర అధ్యక్షుడుతో మాట్లాడుతున్నావ్ జాగ్రత్త, నీకు భవిష్యత్తు లేకుండా చేస్తా.. నిన్ను ఖతం చేస్తా అని తనను బెదిరించారని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంద ప్రభాకర్ వల్ల తనకు ప్రాణహాని ఉందని, బి.ఎస్.పి జాతీయ నాయకత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి నిరుపేద బహుజనులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మంద ప్రభాకర్ లాంటి దుర్మార్గులు బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉండడం, పార్టీని నడిపించడం వల్ల పేద ప్రజలకు హాని జరుగుతుందని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని వారు కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు తగిన న్యాయం చేసి, డబ్బులు ఇచ్చించాలని వారు విజ్ఞప్తి చేసారు.

## “ప్రతి విద్యార్థి తన స్వప్నాలను నిజం చేసుకోవాలి”

● రామిడి స్వప్న విజయ్ రెడ్డి ● స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని సుమకు ఫీజు సహాయం




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 28):”మానవతా ధర్మమే మనుషుల మధ్య బంధాలను బలపరుస్తుంది” అని చెబుతూ, రామిడి స్వప్న విజయ్ రెడ్డి స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థిని సుమకు ఈ సంవత్సరం కూడా ఫీజు చెల్లించారు. ఈ సహాయం ఆమె విద్యను నిరంతరం కొనసాగించేందుకు మార్గం సుగమం చేయిందని కళాశాల ప్రిన్సిపల్ మదార్ ప్రశంసించారు. విద్యార్థిని సుమ మాట్లాడుతూ, “స్వప్న విజయ్ రెడ్డి చేసిన సహాయం వల్ల నాకు చదువు కొనసాగించేందుకు ఒక కొత్త దారి లభించింది. నేను చదువు పూర్తిచేసి ఆమె ఆశీర్వాదాన్ని నిలబెట్టుకోవడం నా లక్ష్యం,” అని భావోద్వేగంగా చెప్పారు. ఈ సందర్భంగా రామిడి స్వప్న విజయ్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి విద్యార్థి తన స్వప్నాలను నిజం చేసుకోవాలి. వారికి సాయం చేయడం నా బాధ్యతగా భావించాను,” అని అన్నారు. ఈ ఉదాత్తమైన చర్య స్ఫూర్తి కళాశాల మొత్తానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

● బడేంపల్లి నరేష్



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28)ః యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశం కోసం చేసిన సేవలు వెలకట్టలేనివని యువజన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణాలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించారు తెలంగాణ ప్రజలు మరిచిపోరని గుర్తు చేశారు ఆయన మృతి దేశానికి తీరని లోటని . ఆయన రాజకీయ. ప్రధాని పనితీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమని తెలిపారు.

## తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ మహాసభ విస్తృఎత నిర్మాణంలో భాగంగా తెలంగాణా బీసీ మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిని శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు హాజరవగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద సన్యాసిరావు యాదవ్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సన్యాసిరావు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు. బీసీ మహాసభ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవిఎం శ్రీధర్ వర్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చల్లా భరత్, సాంస్కృఎతిక విభాగం జిల్లా అధ్యక్షులు కూతలి వేణుగోపాల్, జిల్లా ప్రచార ఇంచార్జి క్యాత్రమోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# దుప్పట్లు పంపిణీ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత అమెరికాకు చెందిన జమ్మల మడక సుబ్ర హ్మణ్య స్వరాజ్ అన్నారు. వారి అబ్బాయి చిరంజీవి సౌర్య పుట్టినరోజు సందర్భంగా యాదమ్మ నగర్ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో ఉంటున్న పేదలకు రూ 6,000 ఖరీదు చేసే 20 షోలాపూ ర్ దుప్పట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. ప్రతి ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు గుర్తుగా అనాధ పిల్లలకి, వృఎధాశ్రమాలకి ఏదో ఒక ప్రాంతంలో వారి సహాయ సహాయ సహాకారా లు అందిచడం వలన బలమైన, సంతోషకర మైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్పడు తుందన్నారు. ఆ ఏరియా ఇన్ ఛార్జ్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహక రించిన ప్రతి ఒక్కరికి డాక్టర్ కామేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పీజేఆర్‌కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతల ఘన నివాళి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి వర్ధంతిని హఫీజ్ పెట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా హఫీస్ పెట్ కూడలిలో ఉన్న పీజేఆర్ విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయంకంలు,కార్యకర్తలు తదితరులు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరవున ఆయన సేవలను నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు టీ.కృఎష్ణ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి,ఊరిటీ వెంకట్ రావు,శేఖర్ ముదిరాజ్,కట్ల శేఖర్ రెడ్డి,గఫర్,నర్సింహ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,కాటికే రాజు,సౌందర్య రాజన్,దర్శన్, మాదా పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్ ,సంగారెడ్డి,రాజు ముదిరాజ్, చిన్న,మురళి, ప్రవీణ్,సుధాకర్,కృఎష్ణ,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కార్తీక్ గౌడ్,లక్ష్మణ్,రూబిన్, మహేష్,గోపాల్ గౌడ్, యాద య్య,వెంకట్ రెడ్డి,కంది చిన్న,ప్రవీణ్, రాజు, బుజేం దర్, కన్నా, ఇస్మాయిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు సాయి కిషోర్, నందు, సురేష్, నవీన్,స త్యరాజ్, అశోక్,నర్సింహ, వినోద్, సింహాచలం, శ్రీనివాస్ ముదిరాజ,కృఎష్ణ రెడ్డి ,శశిధర్, శేఖర్, ప్రదీప్,చారి,సాయి,శంకర్ గౌడ్, జావీద్, భరత్ మహిళలు పార్వతి,ఎం. జయ,స్వాతి రెడ్డి,విజయ లక్ష్మి, శాంత,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# స్నిఫీ ఆధ్వర్యంలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే శంకర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న స్కిల్ స్నిఫీ నిర్వాహకులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28) : మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫ్ ఆధ్వర్యంలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో 2వ బ్యాచ్‌కు శిక్షణ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ ఛైర్మన్ కొందూటి నరేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలను అభినందించారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకులు ఈ ఉచిత స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో శిక్షణ పొందాలని సూచించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థలకు ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత పారిశ్రామికవేత్తలతో మాట్లాడి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు ధరఖాస్తులు

### ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28)ః ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీలోపు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు రూ. 100 చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్‌ను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద 19వ రోజు సమగ్ర శిక్ష జేఏసీ సమ్మె

### ● ఉద్యోగుల పోరాటానికి ఊహాజనిత మద్దతు ● ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపులో సమగ్ర శిక్ష ఉద్యోగులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):మేడ్చల్-మల్కాజ్ గిరి సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో 19వ రోజు సమ్మె విజయవంతంగా కొనసాగింది. శనివారం జరిగిన ఈ సమ్మెలో ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని తమ రెగ్యులరైజేషన్ డిమాండ్లను మరింత బలంగా వినిపించారు. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన త్వరలోనే వస్తుందనే ఆశాభావాన్ని ఉద్యోగులు వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభావితం చేయడం ద్వారా తమ డిమాండ్ల సాధనకు లక్ష్మి గణపతి హోమం వంటి వినూత్న మార్గాలు అన్వయిస్తున్నట్లు జేఏసీ నేతలు వెల్లడించారు. తమ పోరాటాన్ని మరింత బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.విద్యావేత్తలు ఈ డిమాండ్లను న్యాయబద్ధమైనవి అని అభిప్రాయపడి ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపినట్లు తెలిపారు. గతంలో హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ప్రభుత్వ మద్దతు లభిస్తే డిమాండ్లను నెరవేర్చుతామనే హామీని గుర్తుచేశారు.జేఏసీ నాయకత్వంలో నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి దేదీప్య, కోశాధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని, తమ పోరాటం ప్రభుత్వం దృష్టికి త్వరగా చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# కేంద్ర మంత్రిని కలిసిన డాక్టర్ సంపత్ కుమార్

### ● మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసిన డాక్టర్



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః కేంద్ర సహాయ మంత్రి మరియు బీసీ జాతీయ కమిషన్ చెర్మన్‌గా హన్సరాజ్ గంగారాం ను శనివారం నాడు తాండూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు హైదరాబాద్ నగరానికి విచ్చేసిన మంత్రి నీ కలిసి పుష్పగుచ్ఛాము అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మంత్రి తో బీసీ లకు మేలు జరిగే అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

# అయ్యప్ప స్వాముల సన్నిదానం కోసం భూమి పూజలో ఎమ్మెల్యే



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 28):
మహేశ్వరం మండలంలోని కేసీ తండా గ్రామంలో శనివారం కొత్వాల్ చెర్వు సమీపంలో అయ్యప్ప స్వాములు సౌకర్యార్థం సన్నిదానం నిర్మాణం కోసం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంబయ్య యాదవ్, కర్రోళ్ల చెంద్రయ్య, సీహెచ్ చంద్రయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, మంత్రి రాజేష్, పాండు, సప్పిడి రాజు, ప్రభాకర్‌రెడ్డి, లింగం, కృష్ణ, ప్రభాకర్, మోతిలాల్, లక్ష్మణ్ నాయక్, స్వాములు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి




విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనంలో డిఇఓ, ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): మాడ్గుల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శనివారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమికపాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఎంఇఓ సర్దార్‌నాయక్‌తో కలిసి సందర్శించి ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెజిబివిలో సైన్స్ ల్యాబ్, క్రీడావస్తువులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు డిఇఓ దృష్టికి తేగా స్పందించిన ఆయన వారంలోగా ఆట వస్తువులు పంపించేలా చూస్తానని, అదే విధంగా సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం ఎంఇఓ సర్దార్‌నాయక్, జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులతో కలిసి డిఇఓ సుశీందర్‌రావు కెజిబివి విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్నభోజనాన్ని చేశారు. డిఇఓ సందర్శన సమయంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నా వాహనాలు సిజ్

### ● జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు.



వికారాబాద్ మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28)ః వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దన్నారం గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం దాడులు చేశారు. ఈ దాడుల్లో 7గురు వ్యక్తులను పట్టుకుని, 2 లారీలు, 1 టిప్పర్, 1 జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులుని సెల్ :8712670022 ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగావకాశాలు

### ● ధర ఖాస్తులు ఆహ్వానం ● జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగులకు శుభవార్త... జిల్లా నిరుద్యోగ యువతి, యువకులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్-అగ్నివీర్ వాయు ద్వారా ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎం.రాధిక అన్నారు. శనివారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన చేస్తూ, ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ (ఇంగ్లీష్ లో కనీసం 50 శాతం మార్కులు) ఉత్తీర్ణులై 18 నుండి 21 సంవత్సరాలు గల అభ్యర్థులు జనవరి 7, నుండి 27 వరకు అధికారిక వెబ్‌సైట్ అగ్నిపథ్ వాయు.సిడిఏసి. ఇన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# పట్టుబడ్డ గోవా మద్యం..




తాండూరు మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28)ః అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల గంజాయి పట్టుబడ్డట్లు టిడిఎఫ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజనేయులు పేర్కొన్నారు. తాండూర్ రైల్వే స్టేషన్‌లో ఫ్లాట్‌ఫార్మ్ నెః 2 వద్ద ఒక సంచిలో (6) పాకెట్ 2 కిలోల చొప్పున 12 కిలోల గంజాయి దొరికినట్లు తెపపారు. చుట్టుపక్కల వారిని విచారించగా దానీ గురించి సమాచారము లభించలేదన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమరుగ లక్ష ఉండవచ్చని, తదుపరి విచారణ నిమిత్తము కేసు ను తాండూర్ సీఐకి అప్పగించినట్లు తెలిపారు. మొన్న మద్యరాత్రి వాస్కోడిగామా ట్రైన్లో లో చెక్ చెయ్యగ గోవా నుండి తెచ్చిన ఔనీని డ్యూటీ ఇజీతిట మద్యము సుమారుగా 95 బాటిల్స్ దొరికినట్లు తెలిపారు. ఈ మద్యం న్యూ ఇయర్ వేడుకలకు తెచ్చినట్లు గుర్తించారు.